సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

మంగళవారం 04 ఫిబ్రవరి 2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల

సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పూదరి సునీల్ తన తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఈ-శ్రమ్ కార్డు ప్రమాద భీమా వర్తిస్తుందని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. టి. వి. జె. ఎస్. జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారులో గల భూమిని కొనుగోలు చేయడమే కాకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సి. ఐ. టి. యు. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో విద్యార్థులు, ప్రజల అవసరాలను గుర్తించి ఆధార్ కేంద్రాలు అన్ని మండలాలలో ఏర్పాటు చేయాలని కోరారు. బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కాదాసీ రాయపోసు తన పేరిట గల భూమిని తన కొడుకు ఫోర్జరీ సంతకాలు చేసి తన పేరిట మార్పు చేసుకున్నాడని, ఈ మార్పును రద్దు చేసి భూమిని తన పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

మిగితా..2లో

### కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి

# చూపడాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

**జన్నారం, ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బస్టాండ్ సమీపంలో గల రహదారిపై కాంగ్రెస్ నాయకులు కొద్దిసేపు నిరసన తెలుపడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, జిల్లా మండల నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న, ముత్యం సతీష్, కానగంటి రాజన్న, బి.శేషారాం, నందు నాయక్, శాకీర్, హాజార్, దుమల్ల రమేష్, ప్రవీణ్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.



# సంచార చేపల విక్రయు వాహనంను ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంచార చేపల విక్రయ వాహనంను సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా పాలనాధికారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో సంచార చేపల అమ్మకం వాహనాన్ని ఆయన ప్రారంభించి



మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం సరస్వతీ మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తాప్రె సునీతకు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జైనాథ్లో చాపల అమ్మకాలు చాలా జరుగుతాయని అక్కడ దొరికే చేపలతో మంచి ప్రోడక్ట్ తయారు చేసి మొబైల్ వ్యాన్ ద్వారా అన్ని రకాల వంటలు తయారు చేసి లాభాలు పొందాలని అన్నారు.ప్రజలకు మంచి నాణ్యతతో కూడిన వంటలను అందజేసి లాభాలు పొందాలని అన్నారు.సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం 5 రోజుల పాటు సభ్యురాలి కి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. డిఆర్డిఓ. శాఖాధికారులు సహకారం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ. రవీందర్,, జిల్లా మత్స్య శాఖాధికారి, మండల సమైఖ్య సభ్యులు, ఏపిఓ, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మెనూ ప్రకారం

# భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించి ,విద్యార్థులకు మధ్యాహ్న అందించే వంటలను , స్టోర్ రూమ్ లోని సరుకులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో కర్రీలు చేయాలన్నారు. కాలం చెల్లిన సరుకులను ఉపయోగించకూడదని సూచించారు. తొమ్మిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంపై పలు ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా పాఠాలు పూర్తిచేసి తిరిగి సిలబస్ మరోసారి రివిజన్ పై దృష్టి సారించాలన్నారు. పది ఫలితాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థినిలను సన్నద్ధం చేయాలని సూచించారు. గురుకుల పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రత్నా బాయి, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



### జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

# సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్లతో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గూడ ప్రజలను ఆవిష్కరించారు.

( మిగితా...2లో )

# లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలి

**అదిలాబాద్,(గుడిహత్నూర్) జనవరి 3 మేజర్ సూర్య న్యూస్:** ఎస్సి వర్గీకరణ అమలుకై ఈనెల 7 చలో హైదరాబాద్ పేరిట తలపెట్టిన లక్ష డబ్బులు.. వెయ్యి గొంతులు కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు గంగన్న మాదిగ తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం చలో హైదరాబాద్ గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈనెల ఏడవ తేదీ నాడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళేపెల్లి ప్రేమ్ రాజ్, మాజీ ఎంపిటిసి కొల్లూరి వినోద్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

మంచిర్యాల పట్టణం గోపాల్ వాడ ప్రాంతానికి చెందిన కె. భారతి, బుర్ర దేవిక తాము గత సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన పూలబోయిన వెంకమ్మ తనకు భీమిని మండలం చిన్న గుడిపేట గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి లో ఇట్టి భూమి నిషేధిత భూమి మీద చూపుతోందని, నిషేధిత జాబితా నుండి తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన దుర్గం అంజు గంగారం గ్రామంలో ఆశ కార్యకర్త పోస్టు లేక స్థానిక గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు సకాలంలో మందులు అందక ఇబ్బంది పడుతున్నారని, తనకు అవకాశం కల్పించి ఉపాధి అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రానికి చెందిన ముక్క శ్యాంసుందర్ తనకు మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో భూమి ఉందని, ఇట్టి భూమికి గల త్రోవలో కొంత భాగాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ముంతజబొద్దీన్ తన ఇంటికి ఉన్న ఏకైక దారికి అడ్డుపడుతున్న వారిపై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధారి ఖిల్లా జాతర ఏర్పాట్లను
# పరిశీలించిన పోలీసు అధికారులు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీలోని గాంధారి ఖిల్లా జాతర ఈనెల 14,15 ,16 తేదీల్లో జరగడం జరుగుతుంది, ఈ జాతర జరగబోయే



ప్రాంతాన్ని పరిశీలించడం కొరకు సోమవారం మంచిర్యాల్ జిల్లా డిసిపి ఏ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి రవికుమార్, మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై రాజశేఖర్, ఈ జాతర పరిసరాలను రోడ్లను పరిశీలించారు, అదేవిధంగా ఈ జాతర నిర్వాహన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏరియాస్, చెక్ పోస్టు పాయింట్లు పర్యవేక్షించడానికి జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర జరిగే సమయాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాలు

**బోథ్, ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక బోథ్ పట్టణంలోని వివిధ స్కూల్లలో వసంత పంచమిని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాస మహోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి , బాసర జ్ఞాన సరస్వతి కుంకుమను ,అమ్మవారి ఫోటోను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపధ్యాయులు వసంత పంచమి విశిష్టతను చదువుతోపాటు క్రమశిక్షణ, సంస్కారము, మన సంస్కృతి సంప్రదాయాల గుర్చి విద్యార్థులకు తెలిపారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా.దిష్టి బొమ్మ దహణం

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా లోకేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల చూపిన వివక్షకు నిరసిస్తూ మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా




జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ తెలంగాణ పైన కేంద్రం విద్వేషం చూపుతుంది. తెలంగాణ బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా గొంతు ఎత్తాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణ చేస్తే ఉపేక్షించేది లేదు
## -జిల్లా ఆడిషనల్ ఎస్పీ చిత్తరంజన్

**వాంకిడి ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. వాంకిడి మండలంలో చిచ్చుపల్లి, గోయేగాం, గణేష్పూర్ గ్రామాల శివారులో అక్రమంగా పశువులను తరలించేందుకు సిద్దంగా ఉంచిన స్థావరాలపై సోమవారం ఆయన మఫ్టీలో మెరుపు దాడులు నిర్వహించారు. సోనాపూర్ జీపి చిచ్చుపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పశువుల అడ్డలో 50కి పైగా పశువులు పట్టుబడగా అస్వస్థతతో ఉన్న పశువులను గుర్తించి పశు వైద్యుడిని పిలిపించి వైద్యం చేయించారు. గణేషపూర్ శివారులోని పశువుల అడ్డాలో 20కి పైగా పశువులు, గోయేగాం శివారులోని అడ్డాలో 15 పశువులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ దాడులను పసిగట్టిన అక్రమార్కులు అడ్డాల్లో కట్టి ఉంచిన పశువులను పంట పొలాల్లో వదిలేశారని తెలిపారు. అయినా సిబ్బందితో కలిసి దాదాపు వంద పశువులను స్వాదీనం చేసుకుని కాగజ్ నగర్ గోషాలకు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమ పశువుల రవాణ చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, నిబందనలకు విరుద్ధంగా వాహానాల్లో పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి
## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని జరుపుకుంటున్నామని, ఇందులో భాగంగా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండెన్స్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాల పిల్లలకు మాత్రలు వేయడం జరుగుతుందని, జిల్లాలోని 910 అంగన్వాడీ కేంద్రాలలో సుమారు 35 వేల మంది పిల్లలు, 749 ప్రభుత్వ పాఠశాలలో 62 వేల 500 మంది పిల్లలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 188 ప్రైవేట్ పాఠశాలలలోని పిల్లలకు మాత్రలు తినిపించడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఐ. సి. డి. ఎస్., విద్య, కళాశాల విద్య, గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను సమన్వయం చేసుకుంటూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల లోపం నుండి పిల్లలను కాపాడుకునేందుకు సకాలంలో ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందని, ఈ మాత్రలను బాగా నమిలి శుభ్రమైన త్రాగునీటితో తీసుకోవాలని తెలిపారు. వికారం, స్వల్ప కడుపునొప్పి, వాంతులు, విరేచనాల పరిస్థితి నుండి పిల్లలను కాపాడుకునేందుకు ఈ మాత్రలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆశ, అంగన్వాడి, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులు, జిల్లా అధికారులు సమన్వయంతో కృషి చేసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. 1-2 సంవత్సరాల వయసు గల పిల్లలకు మాత్ర సగభాగం పొడిలా చేసి ఇవ్వాలని, పై వయసుగల పిల్లలందరూ ఒక టాబ్లెట్ నమిలి తినేలా వివరించాలని తెలిపారు. మాత్ర తీసుకోవడం తప్పిపోయిన పిల్లలకు ఈనెల 17వ తేదీన మళ్లీ మాత్రలు అందించడం జరుగుతుందని, కార్యక్రమ నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. అనిత, డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో క్రీడల అభివృద్ధికి
# రైల్వే ఇన్స్టిట్యూట్ కృషి
## - అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, రైల్వే ఇన్స్టిట్యూట్ చైర్మన్ ఏ.గోపి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలో క్రీడల అభివృద్ధికి రైల్వే ఇన్స్టిట్యూట్ కృషి చేస్తుందని రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ.గోపి తెలిపారు. సోమవారం పట్టణం లోని రైల్వే ఇన్స్టిట్యూట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్కోర్టును ఆయన ప్రారంభించారు. అంతే కాకుండా రైల్వే ఇన్స్టిట్యూట్ లో షటిల్ కోర్టు ఏడీఎస్టీ వెంకటేశర్లు, ఏడీ ఈఈ ఎం ముఖేష్ లు ప్రారంభించారు. అలాగే ఫెడ్ లైట్స నుఎస్ ఎస్ ఈ/ ఈఎల్ఈ /ఏం/ రతన్ మాలోత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే కాలనీలో రైల్వే ఉద్యోగులు, వారి పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఇక్కడ కొత్త షటిల్ కోర్టు ను కూడా ఏర్పాటు చేసినట్లు ఏడీఈఎన్ తెలిపారు. రాత్రివేళల్లో కూడా క్రీడలు ఆడుకునేందుకు వీలుగా క్రీడమైదానంలో ఫ్లడ్ లైట్ల ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైల్వే ఉద్యోగులు,కార్మికులు వారి పిల్లలు వినియోగించుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కృష్ణ ప్రసాద్, ఎస్ఎస్ఈ/జి సీ అండ్ డబ్ల్యూ శ్యామ్ కుమార్,ఎస్ఎస్ఈ/టీఆర్డి సోమ సంజీవ్ రెడ్డి, ఎస్ఎస్ఈ/సిగ్నల్స్ం కజ్ కుమార్ మీనా,రైల్వేఇన్స్టిట్యూట్ సెక్రటరీ ఒద్ది రమేష్, సీహెచ్ అనిల్, మజ్దూర్ యూనియన్ చైర్మన్ ఎస్ నాగరాజు సెక్రెటరీ సాంబశివుడు, సంగ్ సెక్రటరీ శివ పెద్ద సంఖ్యలో రైల్వే కార్మికులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# తెలంగాణకు 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న రాష్ట్రానికి తెచ్చిన నిధులు మాత్రం గుండుసున్నా

## -బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావలా,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

నిన్న పార్లమెంటులో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ అటు తెలంగాణ రాష్ట్రానికి,ఇటు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయాన్ని మిగిల్చిందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి కేంద్ర ప్రభుత్వ పక్షపాతాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన ర్యాలీగా బయలుదేరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించారు. మోడీ, బిజెపి లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కక్షపూరిత వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే




రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని అన్నారు. కేవలం కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు,ధనవంతుల ప్రయోజనాలకు లబ్ది చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని, బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకి 4 గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీని ఇచ్చినా కూడా ఇక్కడి ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదు, సీసీఐ ఫ్యాక్టరీ తెరిపించటం కానీ, విమానాశ్రయం ఏర్పాటు చేయటం కానీ ,రైల్వే అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరసింహా చారి, అనుముల ఉషన్న ,జుబేదా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి ,అబిబ్,వసీం,అలీం,ప్రవీణ్,ఖమర్ బేగం, ప్రభాకర్,సురేష్,గౌతమ్,సుభాష్,రాజేందర్ ,ఫెరోజ్,కిరణ్, శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వేల గొంతులు - లక్ష డప్పుల మహా ప్రదర్శనను

# విజయవంతం చేయాలి

### - ఎమ్మార్పీఎస్ నేతల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

**మందమర్రి, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్ష డప్పులు మహా సాంస్కృతిక ప్రదర్శనకు వేలాదిగా డప్పులతో బయలు దేరి ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మందమర్రి



పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నేతల ఆధ్వర్యంలో వేల గొంతులు, లక్ష డబ్బుల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు జీడి సారంగం మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరిగే మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనలో మాదిగలు, మాదిగ ఉపకులస్తులు, వర్గీకరణ లక్ష్యాన్ని సాధించడానికి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడి సారంగం మాదిగ, గొల్లపెల్లి ఓదెలు, మిట్టపల్లి బాపు, సప్పిడి శ్రీనివాస్, కంబాల రాజనర్సు, దాసరి రాజనర్సు, ఉప్పులేటి నరేష్, ఇరుగురాల వెంకటే, మంతెన సుమన్, కాంపెల్లి శ్రీనివాస్, శనిగారపు రాజ్ కుమార్, చొప్పదండి స్వామి మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో

# తెలంగాణకు అన్యాయం

### - ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ




ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 2025- 26 సంవత్సర ఆర్థిక బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు ఉన్నా కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవ చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ. లక్ష వేల కోట్ల రూపాయిలు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరం అని అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

## దేవాలయ గుడిని కూడా వదలని దొంగలు

**సారంగాపూర్, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ లక్ష్మి పూర్ గ్రామ శివారులో గల రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో గుర్తు తెలియని దొంగలు అమ్మవారి 3 గ్రాముల బంగారు పుస్తెలు 15 గ్రాముల వెండి వడ్డాణం ఆభరణాలను దొంగిలించి హుండీ తాళం పగలగొట్టి కొంత డబ్బును దొంగలించరని అన్నారు.తీగల సంజీవ్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.



### విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటన

### - ఫిర్యాదు రావడంతో దారి తప్పిన గురువులపై వేటు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలో నర్సాపూర్ జి పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయునితో పాటు ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు రావడంతో నర్సాపూర్ జి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయునితో సహా ఇద్దరు ఉపాధ్యాయులు ఏ .మనోహర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ ( మ్యాథ్స్),ఎస్ .మోహన్ రావ్ స్కూల్ అసిస్టెంట్( ఇంగ్లీష్ ),ఎం .కిషన్ రావ్ పీ జీ హెచ్.ఎం లను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై శాఖా పరమైన విచారణ కొనసాగుతుందని, ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. కాగా ఈ ఘటనపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ఆవిష్కరణ

**లక్సెట్టిపేట, ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్ :**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ను ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఐబి లో



ఎస్సీ వర్గీకరణ అమలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న మాదిగ, ఉపకులాలు, మాదిగ జాతి బిడ్డలు సంకన డప్పు చేతుల సద్ది పట్టుకొని మహా ప్రదర్శనకు హైదరాబాద్ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవునూరి ప్రసాద్ మాదిగ ప్రధాన కార్యదర్శి, మంద మధు మాదిగ పట్టణ అధ్యక్షులు, కల్లేపల్లి విక్రం మాదిగ ప్రధాన కార్యదర్శి, అడ్లూరు శివ మాదిగ మండల గౌరవ అధ్యక్షులు, తోటపల్లి మహేందర్ మాదిగ రాష్ట్ర, జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, ఆవునూరి లచ్చన్న, ముల్కల రంజిత్, ముల్కల రామదాస్, చిప్పకుర్తి నారాయణ, లింగంపల్లి వెంకటేష్, తగరపు సత్యం, కుశనపల్లి రాములు మంద భీమయ్య, కలమదుగు సిసింద్రీ, శాతరాజు రాజేష్, దర్శనాల నవీన్, ప్రశాంత్ మాదిగ కుల బాంధవులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**సోన్, ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పాక్ పట్ల గ్రామానికి చెందిన రైతు సోమవారం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఏ ఎస్సై హైమద్ తెలిపారు. ఏఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పాక్ పట్ల గ్రామానికి చెందిన బోర నర్సయ్య (45) అనే రైతు కౌలు చేసే మొక్క జొన్న పంట రక్షణ కోసం రాత్రి సమయంలో ఎర్త్ వైర్ తో బల్బును వెలిగించేవాడు. ఉదయం పూట ఎర్త్ వైర్ తో ఉన్న బల్బును తీద్దామని వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందినట్లు సోన్ ఏఎస్సై హైమద్ తెలిపారు. శవ పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు దీక్షిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఏ ఎస్సై తెలిపారు.

## నూతన అంబులెన్స్ కు ప్రత్యేక పూజలు

**మామడ,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన 108 అంబులెన్స్ వాహనానికి సోమవారం మండలంలోని పొన్కల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 108 వాహనాల కొరత కారణంగా ఇప్పటివరకు చాలా ఇబ్బందులు పడ్డ ప్రజలకు మండల కేంద్రానికి ఒకటి అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు 108 అంబులెన్స్ సద్వినియోగం చేసుకోవాలని ఈఎంటి శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విజయ సారథి 108 సిబ్బంది రమేష్ నాయకులు ముత్యం రెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.

### బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షునిగా కమ్మల స్వామి

**కడెం, ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్ :**



బీఆర్ఎస్ పార్టీ కడెం మండల యువజన విభాగం అధ్యక్షులుగా కమ్మల స్వామిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు జీవన్ రెడ్డి తెలిపారు. సోమవారం కడెం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడాతూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు మండల యువజన అధ్యక్షులుగా స్వామిని నియమించినట్లు పేర్కొన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా నాయకులు రాజేశ్వర్ గౌడ్, నాయకులు గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం సామాజిక సేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి

**బోథ్, ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలం కౌట (బి) గ్రామంలో నూతనంగా నిర్మించిన రెడ్డి సంఘ భవనాన్ని సోమవారం వసంతం పంచమి రోజు అదిలాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, అదిలాబాద్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం



అధ్యక్షుడు నల్ల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కౌట (బి) రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అదిలాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ. రెడ్డి సంక్షేమ సంఘం సామాజిక సేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ రెడ్డి జాతి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. అనంతరం కౌట (బి) రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు. అదిలాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శులు గోపిడి రాంరెడ్డి, కోశాదికారి యెల్టి కిష్టా రెడ్డి, రాష్ట్ర రెడ్డి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు పి.నారాయణ్ రెడ్డి, కౌఠ.బి. రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో
## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ఆదిలాబాద్ ,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో వసంత పంచమి రోజున ఘనంగా అక్షర బాష్య కార్యక్రమం జరిపించినరు ఈ



కార్యక్రమంలో స్వాతి చౌహన్ పూర్వ విద్యార్థి,మాదని శాంతాన్ పూర్వ ఆచార్జీ ప్రిన్సిపాల్ సంజీవ్ విద్యార్థిని విద్యార్థులు మాతాజీలు ఆచార్జీలు పాల్గొన్నారు.

## ఒమన్ దేశంలో గుండెపోటుతో కవ్వాల్ వాసి మృతి

**జన్నారం, ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్ :**

బతుకుదెరువు కోసం ఓమన్ దేశానికి వెళ్లిన జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన దుర్గం మల్లేష్ (48) అనే వ్యక్తి గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారు. రెండవ కుమార్తె వివాహం ఈనెల 8న జరగనుంది. వివాహం కోసం ఇంట్లో కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసుకోవడంలో నిమగ్నమై ఉండగా మల్లేష్ మృతి చెందినట్లు ఫోన్లో సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్

**పెంచికల్ పేట్ ,సూర్య మేజర్ న్యూస్**


పెంచికల్ పేట్ మండలం కేంద్రం లో సోమవారం రోజున క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని, యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెంచికలపేట మాజీ జడ్పీటీసీ సభ్యులు సముద్రాల సరిత రాజన్న, దహెగం మాజీ జెడ్పిటి సభ్యులు రామారావు, రాచకొండ కృష్ణ,శంకర్‌గౌడ్,ఇలియాస్,శ్రీనివాస్,రాజు,ఉస్మాన్,తదితరులు పాల్గొన్నారు.



### వెలిగిపోతున్న అస్పృశ్యత
## ప్రశ్నిస్తే పాపమంట

**తలమడుగు,సూర్య మేజర్ న్యూస్**

స్వతంత్ర దేశంగా భారతదేశాన్ని సాధించుకున్నాక భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ఆ నిబంధనలను ఉల్లంఘించినచో ప్రభుత్వం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తక్కువ జాతి, ఎక్కువ జాతి. నల్లవాడు, తెల్లవాడు. ఆడ, మగ. వర్ణ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి రాజ్యాంగంలో వారి వారి స్థానాలకు తగ్గ హక్కులను ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించడం జరిగింది. కని స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న. వర్ణ వ్యవస్థ ద్వారా వందల సంవత్సరాల నుంచి అంటరానితనాన్ని అస్పృశ్యతను తో ఎంతో నలిగిపోతున్న ప్రజల కోసం ఆనాడు అంబేద్కర్ ఆలోచించి అస్పృశ్యతను అరికట్టడానికి స్వతంత్రం సాధించుకున్నాక రాజ్యాంగంలో చాలా ఆర్టికల్లు పొందుపరిచారు. ఏ మతం వారి కైనా ఏ కులం వారి కైనా వాళ్ళ మతాన్ని, వాళ్ళ కులాన్ని పేరు పెట్టి వక్రీకరించి అసభ్యకరమైన పదజాలం వాడిన తక్కువ చేసి మాట్లాడిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉన్నప్పటికీ ఆ చర్యలను ఏమాత్రం పట్టించుకోకుండా కొంతమంది ఆధిపత్య కులాలకు చెందిన నియంత పాలకులు కొన్ని గ్రామాలలో ఇప్పటికీ కొంతమంది వర్గ భేదాలు, కుల భేదాలు తక్కువ వాడు, ఎక్కువ వాడు అనే మాటలు వారి చేష్టల ద్వారా చూపెడుతూ ఇప్పటికీ వర్ణ వ్యవస్థని అనుసరించి నిమ్న జాతి వాడికి ఇతర మతం వాడికి ఒకలాగా గౌరవం అగ్రవర్ణానికి చెందిన వాడికి ఒకలాగా గౌరవం కల్పిస్తున్నరు. వర్ణబేదాన్ని చూపిస్తున్న తీరు ఇప్పటికీ చాలా గ్రామాలలో దళితుల ఇళ్లల్లో వివాహమేనా ఇతర మంచి కార్యక్రమాలైనా ఫంక్షన్ లైన జరుపుకుంటే వచ్చిన చుట్టాలకు వాళ్ళ జాతి వాళ్లకు ఒక దగ్గర భోజనం అగ్రవర్ణాల ప్రజలకు మరో దగ్గర భోజనం వసతి కల్పిస్తున్న సంఘటనలను కళ్ళ ముందు నేటికీ చూస్తూనే ఉన్నాం. హిందువులంతా ఒకటే అంటాం ఓ గ్రామంలో సహచర హిందువులే అయినా దళితులను ఆలయంలోకి వెళ్లకుండా వెళ్తే పాపం చుట్టుకుంటుందని పైనుంచి కొంతమంది పెద్దలు హితబోధ చేస్తుండటంతో పాపం కొన్ని గ్రామాలలో గుడిలో కూడా దళితులను వెళ్లనివ్వని గ్రామాలు ఉన్నాయి. మరో గ్రామంలోనైతే విచిత్రమైన సంఘటన చూడొచ్చు అదేంటో కాదు బ్రతికున్నప్పుడు ఎలాగో విలువనీయరు చచ్చాక కూడా మాదిగ,మాలలకు విలువనివ్వకుండా దళితులకు ఒక స్మశాన వాటిక అగ్రకులాలకు






మరో స్మశాన వాటిక ఎంత విడ్డూరంగా ఉంది చనిపోయాక కూడా మీరు తక్కువ జాతి వాళ్లు మీరు ఇక్కడే అంత్యక్రియలు జరుపుకోవాలని నిర్ణయాలు తీసుకొని రెండు రెండు స్మశాన వాటిక లను మెయింటెనెన్స్ చేస్తున్న గ్రామాలు కూడా కళ్ళముందు కనిపిస్తున్నాయి. వర్ణభేదం లేదు కులభేదం లేదు, మతభేదం లేదు మతసామరాస్యాలకు ప్రతీకగా కులం మతం భేదం లేకుండా మొహరం పండుగను జరుపుకోవాలని అందరూ అంటుంటారు కానీ ఇందులో కూడా కులాలను పట్టి ఈ కులం వాళ్లు హస్సేన్ హుస్సేన్ లను ఎత్తుకోవచ్చు మాదిగ,మాలలు ఎత్తుకోరాదు వారికి పాపం తలుగుద్ది ఎత్తుకుంటే వాళ్లు చనిపోతారు అని భయపెట్టి కొన్ని గ్రామాలలో ఉన్న మాదిగ మాలలు కూడా భయంతో ఎత్తుకోవడానికి కూడా వనికి పోతూ భయపడుతున్నారు. ధైర్యంగా వెళ్లి అడుగుదామని చూస్తే వాళ్లను ఏదో ఒక రకంగా జాతి నుంచి వెలస్తం గ్రామం నుంచి వెలుస్తాం గ్రామంలో ఏ పని జరిగిన మాదిగలు డబ్బులు కొట్టొద్దు మాలలు ఊరు నుంచి వెళ్ళిపోవాలి అని తీర్మానాలు రాసి వెళ్ళగొట్టిన రోజులు ఉన్నాయి. అదే తీర్మానాన్ని చింపి అంతా కలిసి ఉందాం అని తప్పైందని తీర్మానం చేసిన గ్రామాలు కూడా ఉన్నాయి. మీ చుట్టుపక్కల గ్రామాలలో ఒక మొహరం పండుగను చూస్తే తెలుస్తుంది ఇప్పటికి కొన్ని గ్రామాలలో కులాలపై అంటరనితనాన్ని చూపిస్తున్నారని అక్కడే తెలిసిపోతుంది. అదలా ఉంటే వేరే గ్రామాలలో మాదిగ మాలలు సవర్లను ఎత్తుకుంటున్నారు అక్కడ ఉండేది ఎస్సీలే. మరి అక్కడ అంటారని తనాన్ని దేప్పిపొడుస్తున్న గ్రామాలలో ఉన్నది ఎస్సీలే. అక్కడ ఎత్తుకుంటే దళితులకు ఏమి కానప్పుడు ఇక్కడ ఎత్తుకుంటే దళితులు చచ్చిపోతారని ఎలా నమ్ముతున్నారు ఈ నమ్మకాలు ఎలా వచ్చాయి ఏది ఎలా జరిగినా సమాజం సోషల్ మీడియాతో సైన్స్ పరిగెత్తుతున్న రోజుల్లో కూడా పిచ్చి నమ్మకాలతో దళితులను ఇంకా అనగతొక్కుతూనే ఉన్నారు. ఇది కళ్ళ ముందు కనిపిస్తున్న వర్ణ భేదాలు ప్రతి నాయకుడికి గుర్తు ప్రతి అధికారికి గుర్తు కానీ ఎవరు దీని గురించి పట్టించుకోరు ఎందుకంటే కులాల జోలికి వస్తే మేము మా పిల్లలు మా కులం వేరు కదా మేము దాని గురించి మాట్లాడలేము అని మూగబోయిన అధికారులు ప్రజాప్రతినిధులు కూడా ఉండి లేనట్టు రోజులు గడిపేస్తున్నారు. ఇదంతా పక్కన పెట్టేద్దాం చిన్న ఉదాహరణ మీ ముందుకు తీసుకొస్తా ఓ అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి కి యాక్సిడెంట్ అయి ఆసుపత్రికి తీసుకెళ్తారు అక్కడ బ్లడ్ చాలా అవసరం పడుతుంది బ్లడ్ ఇప్పుడు ఇవ్వకపోతే చనిపోయే పరిస్థితి కూడా ఉందని డాక్టర్ చెపుతారు అయితే ఆ వ్యక్తి బ్లడ్ గ్రూపు వాళ్ళ కుటుంబంలో గానీ వాళ్లకి తెలిసిన వాళ్లలో గాని ఆ బ్లెడ్ గ్రూపు ఉండదు. ఒక నిమ్న కులానికి చెందిన ఒకరికి ఆ రక్తం ఉందని తెలిశాక వెంటనే ఆయనకు సమాచారం ఇవ్వగానే ఆయన వచ్చి ఆయన రక్తాన్ని ఆ వ్యక్తికి ఇచ్చేస్తారు. ఇప్పుడు రక్తంతో ఆరోగ్యవంతంగా అయ్యాక పైన తెలిపిన కొన్ని అంశాలు తెలిపం కదా అందులో ఒక్కోటి చూద్దాం అగ్రవర్ణాలకు ఒక దగ్గర భోజనాలు నిమ్న జాతులకు ఒక దగ్గర భోజనాలు పెడ్తారు మరి ఈయన ఇప్పుడు ఎక్కడ తినాలి. రెండు స్మశాన వాటికలు ఉన్నాయి ఈయన అగ్రకులానికి చెందినవారు ప్రవహించే రక్తం నిమ్న కులానికి చెందినవారిది ఇప్పుడు ఈయన మరణించాక వారి పార్తివదేహం ఎక్కడ కాలుస్తారు మాదిగ మాల స్మశానవాటికలోన అగ్రకులాల స్మశాన వాటికలోన. సవారిని ఎత్తుకున్నాడనుకో మంచిగా సంతోషంగా ఏళ్ల తరబడి బ్రతుకున్నాడు మారి ఆయనలో ప్రవహించే రక్తం ఓ నిమ్న జాతి వాడిది కదా ఆయనకు పాపం తలగాలి కదా ఆయన ఎందుకు బ్రతికున్నాడు సంతోషంగా ఉన్నాడు. ఇందులో తీరి ఏంటంటే మనిషిని మనిషి ప్రేమించాలి గౌరవించాలి విలువని ఇచ్చిపుచ్చుకోవాలి కానీ నువ్వు తక్కువ వాడివి నేను ఎక్కువ వాడని అనే భేదాలు ఉన్నంతకాలం మన దేశం అభివృద్ధి చెందని దేశంగా నిలుస్తూనే ఉంటుంది. అడవిలో బ్రతుకుతున్న మృగంలా కాకుండా సమాజంలో బ్రతికున్న మనిషిలా కులమతాలు వేరు కాదు మనుషులంతా ఒక్కటే రా అనే సాటి మనిషిని మనిషిలా చూసే భావన నీకు ఎప్పుడైతే కలుగుతుందో అప్పుడు నీలో ఉన్న మానవత్వం జ్యోతిల వెలుగుతూ నువ్వు చేసే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుంది. సమాజంలో కూడా నీకంటూ ఓ మంచి గుర్తింపు లభిస్తుంది. ఇంకొన్ని గ్రామాలలో కులమతాలు చూడకుండా ఎక్కడ కష్టం వచ్చిన మేమున్నామంటూ ఒకరికొకరు సహాయం చేసుకుని ఆ కష్టాన్ని తరిమేసే మనుషుల్లో ఉండే మహానుభావులు ఉన్న గ్రామాలు కూడా చూస్తూనే ఉంటాం ఇలాంటి గ్రామాలను అలాంటి మనుషులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం.

### నరేందర్ మోడీకి
## ఆదాని అంబానీ ఇష్టం

**జైనూర్ ఫిబ్రవరి 3 మేజర్ సూర్య న్యూస్**

భారత ప్రధాని నరేందర్ మోడీకి ఆదాని అంబానీ అంటే ఇష్టం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్,ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై కేంద్రం వివక్ష చూపడం తో సోమవారం జైనూర్ మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, ప్రధాని నరేంద్ర మోదీ,నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ తెలంగాణ ప్రజలను కష్టాలపాలు చేస్తున్నారని,ఈ విధమైన రాజకీయాలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ తరపున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి,మోదీ కక్షపూరిత రాజకీయాలను ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష కు నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టరూ. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాత్ రావ్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మునిర్ అహేమద్, ఇందర్ వెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మరోతి,ఆసిఫాబాద్ నియోజకవర్గ మండలల అధ్యక్షులు,మాసాదే చరణ్, షేక్ అబ్దుల్ ముఖీద్ అహేమద్, కూసుం రావ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయం

## - జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్:**

అత్యవసర వైద్య సేవలు, సికిల్ సెల్-తల సేమియా వ్యాధిగ్రస్తులకు, రక్త నిధి కేంద్రం ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ నగర్ లో గల రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయం (వృద్ధులు, అనాథ పిల్లల ఆశ్రమం)లో తల సేమియా-సికిల్ సెల్ వార్డ్ నూతన భవన నిర్మాణం కొరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బొప్పు సతీష్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు, గర్భిణులకు అత్యవసర సేవలు అందించడం, తల సేమియా -సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడంలో విశేష సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో తల సేమియా-సికిల్ సెల్ వార్డు నూతన భవన నిర్మాణం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసి వ్యాధిగ్రస్తులకు సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహించి ఔత్సాహికులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్త నిల్వలను అత్యవసర సేవలు అవసరం ఉన్న వారితో పాటు సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అవసరం నిమిత్తం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎం. సి. సభ్యులు మధుసూదన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం బడ్జెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిండ్రు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేయడం.జరిగినందున స్వయంగా ప్రధానమంత్రి జిల్లాకు వచ్చి మాట ఇచ్చి ఆర్మూర్ టు అదిలాబాద్ రైల్వే లైన్ మరియు ఏర్పోర్ట్ ఇండస్ట్రీస్ ఒక్కటి కూడా మంజూరు చేయనందున నిరసనగా మండలం కాంగ్రెస్ పార్టీ తరపున బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు



మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేంద్ర ఆధ్వర్యంలో ఇచ్చోడ మండల కాంగ్రెస్ తరపున అంబేద్కర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి,మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటేష్,ఏం సి వైస్ చైర్మన్ చౌహన్ శేష రావు, వైస్ ఎంపీపీ జాలేజాకు, బోథ్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ కాన్స్టెన్సీ ఎస్సీ సెల్ కొత్తూరు లక్ష్మణ్,ఇచ్చోడ మైనార్టీ చైర్మన్ రషీద్, ఎస్సీ సెల్ చైర్మన్ పట్ల గోవర్ధన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, మండల్ జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ లు బైరి లచ్చన్న,దుధిరం గంగా ప్రసాద్, జ్యోతిరామ్,మాజీ సర్పంచ్ బాలాజీ, మాజీ ఉప సర్పంచ్ షేక్ గౌస్, మాజీ ఉపసర్పంచ్ అజీమ్,మాజీ ఎంపీటీసీ జాహిద్, ఇచ్చోడ టౌన్ ప్రెసిడెంట్ ఠాకూర్ విజయ్ సింగ్, షాదుల్ల,ముష్రాఫ్ ఖాన్, మునేశ్వర్ కోటేష్ లక్ష్మన్న,జహీర్, మజీద్ ఖాన్,షఫీ అహ్మద్, ప్రవీణ్,పటేల్ గోనె లక్ష్మి,ఏ బాలాజీ,కె వినాయక్,కే సందీప్ రాథోడ్,సంజు హోరన్,మారుతి,మిశ్రం రెడ్డి,మహాదేవ్ కుదుస్,డాక్టర్ సోమన్న, మండల నాయకులు అలాగే కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు

**నస్పూర్, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులకు, మంగళవారం ఉదయం 9 గంటల నుండి నస్పూర్ సిసిసిలోని ఆఫీసర్స్ క్లబ్ నందు, సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో, బీపీ, బ్లడ్ షుగర్, బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు, స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని,సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపినారు. కావున ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపినారు.

## సంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్

### - కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి

### - కొండు బానేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనది. రైతులు వ్యవసాయ ఉపాధి కార్మికులకు అసంఘటిత రంగా కార్మికులకు పేదలకు ఈ బడ్జెట్లో అన్యాయం జరిగింది, నిధుల కేటాయింపు కోతలు జరిగాయి. ఆహార భద్రతకు నిధులు తగ్గించారు. ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమే అని అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం ఐఐటి సైనిక్ పాఠశాలలు కేంద్ర విద్య సంస్థలు రాష్ట్రానికి రావలసి ఉండగా కేంద్ర విద్యా సంస్థలను కేటాయించకుండా మరోసారి తెలంగాణ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని అన్నారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

**వాంకిడి ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బంబార ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వైద్య సిబ్బంది కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాది లక్షణాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై పిల్లలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దీని ద్వారా అంటు వ్యాదులు సోకకుండా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్, వార్డెన్ రాంచందర్, ఏఎన్ఎం సునంద, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్లో ఆదిలాబాద్ అన్యాయం

**తలమడుగు ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాని అదిలాబాద్ జిల్లాకు గాని బడ్జెట్లో అన్యాయం జరిగిందని మాజీ జెడ్పిటిసి గోకా గణేష్ రెడ్డి అన్నారు.



తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి జిల్లాకు వచ్చి మాటిచ్చిన ఆర్మూర్ టు అదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పోర్ట్ ఇండస్ట్రీ కారిడార్లలో ఒక్కటి కూడా మంజూరు చేయనందుకు నిరసన తెలుపుతున్నామని ఇకనైనా కేంద్ర ప్రభుత్వం అదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో నడపడానికి కృషి చేయాలని లేనియెడల జిల్లా ప్రజల ఉసురు మీకు తాకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, బొల్లారపు బాబన్న, నాయకులు కల్యాణం రాజేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, వెంకన్న యాదవ్, దేవన్న, ప్రేమ్ రెడ్డి, రామచంద్ర, నారాయణ, విలాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై

# చిన్న చూపు చూస్తుంది

### - బడ్జెట్‌లో తెలంగాణకి తీవ్ర అన్యాయం

### - కడెం కాంగ్రెస్ నాయకులు

**కడెం, ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కడెం కాంగ్రెస్ నేతలు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కడెం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జి లు కట్టుకొని ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని ఆదిలాబాద్ పార్లమెంట్ సంఖ్య స్థానం లోనే నంబర్ 1 అని, కానీ అభివృద్ధి లో గుండు సున్నా అని అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ లో నలుగురు ఎమ్మెల్యేలు, బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్ , నాయకులు ముస్కు రాజు, యాదగిరి శనిగరపు, కమలాకర్ , రహీమ్ , బొడ్డు గంగన్న , ఇందూర్ చిన్నయ్య, లచ్చన్న , గాండ్ల శేఖర్ ,దుర్గం రాజేష్, పడిగెల రాజు , రాజేశ్వర్, బబ్లు, బ్రహ్మ చారి , ముక్కెర శ్రీనివాస్ , రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కిడ్జి ఎలిమెంటరీ స్కూల్ పై చెర్యలు తీసుకోవాలి

### -ఐక్య విద్యార్థి సంఘం.

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారిరాలు లలితకి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కిడ్జి ఎలిమెంటరీ స్కూల్ పై చెర్యలు తీసుకోవాలి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి కాకుండానే కిడ్జి




ఎలిమెంటరీ స్కూల్ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఈ స్కూల్ కు ఎలాంటి అనుమతులు లేవు, పైగా బిల్డింగ్ నిర్మాణ పనులు కూడా పూర్తి కాలేదు.అందులోనే సోమవారం పాఠశాలను తెరిచి,రంగులు,హంగు హార్భాటాలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించి వసంత పంచమి రోజున అడ్మిషన్లు పొందిన వారికి ప్రత్యేక రాయితీ ఉంటుంది చెప్తూ,తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు పొందుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు పొందుతున్న ఈ స్కూల్ పై విచారణ జరిపించి,ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్, షేక్ సల్మాన్ పాషా,జుమ్మడి గోపాల్,జాగిరి రాజేష్,పూరెల్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

